ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -316 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 5 అక్టోబర్ 2025

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం

కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ

బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్



2లో.

# ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

- సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు
- నికర జీఎస్టీ రాబడి రూ.2,789 కోట్లుగా నమోదు
- గతేడాదితో పోలిస్తే 7.45 శాతం పెరిగిన నికర రాబడి
- పెట్రోలియం వ్యాట్‌తో ఖజానాకు రూ.1,380 కోట్ల ఆదాయం
- వృత్తిపన్ను వసూళ్లలో 43.75 శాతం భారీ వృద్ధి




2లో.

# డ్రైవర్ల కోసం యాప్



## ఒక్కో ఆటో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

గతంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సింఎం బాబు

రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్

విజయవాడ, **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** ఆటో డ్రైవర్లకు రూ. 15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ మిగతా 2లో...



# పార్టీ శ్రేణులతో మమేకం కావాలి



- ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి
- జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు
- 'జెన్ జి'తో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఉండండి... నవ తరం ఆలోచనలు, తెలుస్తాయి
- నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి నిర్వహించాలి
- జనసేన శాసన సభా పక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కల్యాణ్

విజయవాడ, **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** 'ప్రజా ప్రతినిధులుగా అందరం యువత, మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల నిర్మాణం, అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటికి అవసరమైన ప్రాజెక్టులు సాధన, నిధులు సమీకరణపై మిగతా 2లో...




# స్థానికంపై ముందుకే

## ప్లాన్-ఏ కాకపోతే ప్లాన్-బీకి సన్నాహాలు

కోర్టుల్లో అఫిడవిట్ల నేపథ్యంలో సర్కారు నిర్ణయం

అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి : మంత్రులకు సీఎం దిశా నిర్దేశం

**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** 'ఇప్పటికే చాలా ఆలస్యమైంది. అందువల్ల ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు సాధ్యం కాకపోతే.. పార్టీ పరంగానైనా ముందుకెళ్లాలి. కానీ ఎన్నికలకు వెళ్లి తీరాలి.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి%ౌ%' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు తాజాగా చేసిన దిశా నిర్దేశం ఇది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కొందరు హైకోర్టుకు వెళ్లటం, ఈనెల 8న దానిపై తీర్పు వెలువడనుండటం, మరికొందరు ఇదే అంశంపై సుప్రీంకోర్టు గడపతొక్కటం తదితర పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలకు సీఎం ఈ రకంగా ఆదేశాలిచ్చినట్టు తెలిసింది. దీనిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌తో కూడా ఆయన పలు దఫాలు సమాలోచనలు చేశారు. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో స్థానిక సంస్థల్లో 22.78 శాతం మేర రిజర్వేషన్లను ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. మిగతా 2లో...

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది

వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం

జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

రాయ్‌పూర్, **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.

మిగతా 2లో...



## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు..

# సుప్రీంకోర్టులో పిటిషన్

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వంగ గోపాల్ రెడ్డి

ఈ నెల 6న విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం

ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా

న్యూఢిల్లీ, **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిగతా 2లో...




# పీఓకేలో హింస...

పాక్ చర్యలను తీవ్రంగా

ఖండించిన భారత విదేశాంగ శాఖ

నిరసనకారులపై పాక్ దళాల అణచివేత

హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా మృతి, పలువురికి తీవ్ర గాయాలు




2లో.

# ఆటో డ్రైవర్ల కోసం యాప్





,(మొదటి పేజీ తరువాయి)

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఓకేలో హింస... పాక్ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిలీ**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ దళాలు జరుపుతున్న అణచివేతను భారత్ తీవ్రంగా ఖండించింది. అక్కడి ప్రజలపై పాక్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని, ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.గత కొన్ని రోజులుగా పీఓకేలో తమకు కనీస హక్కులు కల్పించాలని, వ్యవస్థీకృత అణచివేతను ఆపాలని కోరుతూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో ఇప్పటివరకు కనీసం 10 మంది పౌరులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు."పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలు, అమాయక పౌరులపై పాకిస్థాన్ దళాల దౌర్జన్యాలపై వస్తున్న నివేదికలను మేము గమనిస్తున్నాం. చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వనరులను పాకిస్థాన్ ప్రణాళికాబద్ధంగా దోచుకోవడమే ఈ హింసకు అసలు కారణం" అని జైస్వాల్ విమర్శించారు.జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు. పీఓకేలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ తప్పకుండా జవాబుదారీగా ఉండాలని భారత్ డిమాండ్ చేసింది.మరోవైపు, పాకిస్థాన్‌కు చెందిన మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీపీ) కూడా పీఓకేలో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొంది. నిరసనకారులతో పాక్ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు.
అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో
యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## పార్టీ శ్రేణులతో మమేకం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి శాసన సభ్యుడు అధ్యయనం చేసి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. శనివారం రాత్రి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసన సభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. మూడు గంటలపాటు సుదీర్ఘంగా సమావేశం సాగింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పాలన, రాజకీయపరమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ అయిదు నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలి. జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు వేయండి. ఈ క్రమంలో వారితోపాటు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించండి. తద్వారా ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారులకు సంక్షేమం ఏ విధంగా చేరుతుందీ, అక్కడి యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఏ విధంగా కల్పించాలి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లాంటి విషయాలపై దృష్టి సారించండి. అదే సందర్భంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కల్పిస్తున్న రహదారుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలి. కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలి. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందుకోసం శాసన సభ పక్షం నుంచే ఒక్కో అంశంపై ఒక్కో కమిటీ వేసుకొందాము. ఆరు వారాల్లోగా ఆయా కమిటీలు నివేదికలు అందించాలి.
మీ నియోజకవర్గాలలో ఉన్న ప్రధాన సమస్యలపై కూలంకషంగా పరిశీలన చేయండి. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని చర్చించేందుకు సిద్ధంగా ఉండండి. అదే విధంగా మీ నియోజకవర్గాల్లో మీరు అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్, సక్సెస్ స్టోరీస్ ను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియచేయండి. వాటిని సభ ముందుకు తీసుకువెళ్దాము. నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి కార్యక్రామాన్ని చేపట్టే దిశగా చర్యలు మొదలుపెట్టండి. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు, వారి బాధలు మరింతగా తెలుస్తాయి.

### స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలు

కూటమి పార్టీలపరంగా మీమీ నియోజకవర్గాల్లో మూడు పార్టీల సమన్వయ సమావేశాలు ప్రతి నెలా నిర్వహించాలి. ఆ సమావేశాల్లో కూటమి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకొనేలా ముందుకు వెళ్ళాలి. ఈ క్రమంలో సమష్టిగా ఆలోచనలు చేసి, ఒక్కటిగా గళం వినిపించాలి. కూటమిని బలపరుస్తూనే మన పార్టీని బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి. ఇందుకోసం మన పార్టీ తరఫున త్రిశూల్ వ్యూహాన్ని అమలు చేయాలి. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే మీకు తెలియచేస్తాను. వాటిని ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో అమలు చేయాలి.

## ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
ఏపీ ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ఆర్థికంగా పటిష్ఠమైన పునాదులపై పయనిస్తోంది. ప్రత్యేకించి 2025 సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని స్పష్టం చేస్తోంది. అంచనాలను మించి రాబడి నమోదు కావడం, వాణిజ్య పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాష్ట్రానికి నికర జీఎస్టీ రూపంలో రూ.2,789 కోట్ల ఆదాయం రాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. 2024 సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే నికర రాబడి 7.45 శాతం పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా అధికారులు అభివర్ణిస్తున్నారు. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు, ఐజీఎస్‌టీ సర్దుబాటు ద్వారా మరో రూ.1,605 కోట్లు ఖజానాకు చేరాయి. రాష్ట్రంలో వస్తు వినియోగం పెరగడంతో పాటు, పన్నుల సేకరణలో అధికారులు కఠినంగా వ్యవహరించడమే ఈ వృద్ధికి కారణమని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎ. బాబు తెలిపారు.జీఎస్టీతో పాటు ఇతర పన్నుల వసూళ్లలోనూ ఏపీ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించింది. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూపంలో సెప్టెంబర్‌లో రూ.1,380 కోట్ల ఆదాయం వచ్చింది. గత మూడు నెలలుగా పెట్రోల్ అమ్మకాలు నిలకడగా పెరగడమే ఇందుకు దోహదం చేసింది. మరోవైపు వృత్తిపన్ను వసూళ్లలో ఏకంగా 43.75% వృద్ధి నమోదవడం విశేషం. రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగిత పెరిగిందనడానికి ఇది సూచికగా నిలుస్తోంది.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు..

## తెలంగాణ స్థానిక ఎన్నికలు.. సుప్రీంకోర్టులో పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 6న ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8న తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం హైకోర్టు, సుప్రీంకోర్టుకు చేరడం గమనార్హం.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.

## స్థానికంపై ముందుకే

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అప్పట్లో ఆ మేరకు అసెంబ్లీ తీర్మానించింది. తద్వారా రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా జాగ్రత్తపడ్డారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్%ా% బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఆ మేరకు ఇప్పుడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీల్లో రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. దాంతోపాటే ఎలక్షన్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. అయితే ఆ తర్వాత కొందరు ఇటు హైకోర్టును, అటు సుప్రీంకోర్టును ఆశ్రయించటంతో%ా% 'ప్లాన్-ఏను అమలు చేయలేకపోతే ప్లాన్-బీకు వెళదాం%ా%' అనే సంకేతాలను సీఎం రేవంత్ కాంగ్రెస్ శ్రేణులకు ఇచ్చారు. న్యాయస్థానాల్లో తీర్పులు ఎలా వచ్చినా%ా% ఎన్నికలను ఆపకుండా 'ముందుకే వెళ్లేలా%ా%' ప్లాన్‌ను అమలు చేయాలంటూ ఆయన వారికి మార్గదర్శనం చేశారు.%గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన 22.78 (ఇంచుమించు 23 శాతం) శాతం రిజర్వేషన్లకు అదనంగా ఇప్పుడు 19 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సంగతి విదితమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రకారం వీటిని ఖరారు చేసినట్టు రేవంత్ సర్కారు చెబుతోంది.

# ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు నగదు జమ. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 04:** స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉప రవాణా అధికారి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు, నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అనుసంధాన సమస్యల కారణంగా కొందరు అనర్హులుగా తేలిన అవకాశం ఉందని, వార్డు మరియు గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

నియోజకవర్గాల వారీగా నంద్యాల - 2,217 మంది, ఆళ్లగడ్డ - 1,294, బనగానపల్లె - 1,170, శ్రీశైలం - 1,654, పాణ్యం - 611, నందికొట్కూరు - 1,697, డోన్ - 1,363. మొత్తం 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. 40 సంవత్సరాలు దాటిన డ్రైవర్లు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, కార్మిక శాఖ లేదా ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియం గల బీమా పొందాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక మొత్తాన్ని ఆటో రిపేర్లు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

పేదల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద నంద్యాల జిల్లాలో 2.16 లక్షల మంది లబ్ధిదారులకు రూ.92 కోట్లు అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున అందజేయడం జరుగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లాలో 2,499 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్ పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయం అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాకపోకల్లో అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, జిల్లాలో 60 శాతం మహిళా ప్రయాణికులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.

అనంతరం విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం లైవ్ ప్రసారాన్ని హాజరైన వారు వీక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆటోలో టౌన్ హాల్ వరకు ప్రయాణించి ఆటో డ్రైవర్లతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీవో శివారెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.







## పభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్స్ అందజేసిన ఆత్మకూరు సుదర్శనం శెట్టి.

**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.**

**రోగుల సౌకర్యార్థం చక్రాల కుర్చీలు రెండు అంద చేత.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి,ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీ సౌజన్యంతో రెండు చక్రాల కుర్చీలు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి కి అందజేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాత ఆత్మకూరు సుదర్శనం శెట్టి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, పాల్గొని మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల రద్దీ పెరగడంతో చక్రాల కుర్చీలు అదనంగా అవసరం ఉన్నాయని తెలుసుకుని రెండు మడత పెట్టడానికి అనుకూలంగా ఉండే చక్రాల కుర్చీలు అందజేశామని చెప్పారు. డాక్టర్ మల్లీశ్వరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరపున చక్రాల కుర్చీలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ జిలాని, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీ ప్రతినిధి ఆత్మకూరు చంద్రమోహన్, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు మేడం చంద్రశేఖర్, ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 04:**
సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కి 15వేల రూపాయలు వారి అకౌంట్లో వేయడం చాలా సంతోషమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలిపారు.నాలుగు రోడ్ల కూడలి నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ఆటో డ్రైవర్లతో, ఆటో నడుపుతూ ర్యాలీగా వెళ్లిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,ఆళ్లగడ్డ వ్యాప్తంగా 1244 మంది డ్రైవర్లకు 1.96 లక్షల రూపాయలు, ఇవ్వడం జరిగిందని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 3 ఆటో స్టాండ్లు త్వరలోనే పూర్తి చేస్తామని, ఆటో డ్రైవర్లకు ఎప్పటికీ చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం తోనే ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నిండాయని, ప్రతి వస్తువుపై జిఎస్టి రేట్లు తగ్గించి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసాం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. మన ఆళ్లగడ్డ లోని డీఎస్సీ కి 200 మంది ఎంపిక అవడం చాలా సంతోషమని, మా నుండి ఏం అవసరం వచ్చినా ఏ టైంలో అయినా మా వాట్సాప్ సేవలు మీకు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక సమస్య పరిష్కరిస్తామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ అభివృద్ధికి మీరందరూ సహకరిస్తే మీరు ఊహించనంత రీతిలో ఆళ్లగడ్డ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.





# టపాసు విక్రయశాలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు.

## జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 4:**
నంద్యాల జిల్లాలో టపాసు విక్రయశాలల ఏర్పాటు కోసం ఈ సంవత్సరం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు మంజూరు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తెలిపారు. శనివారం నాడు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాత్కాలిక టపాసు విక్రయశాలల ఏర్పాటుపై సంబంధిత శాఖాధికారులు, వ్యాపారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం నుంచి ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతులను ఒకే చోట ు సింగిల్ విండో వ్యవస్థ ద్వారా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనివల్ల వ్యాపారులకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. తాత్కాలిక లైసెన్స్ పొందదలచిన వ్యాపారులు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోపు సంబంధిత రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు సమర్పించుకోవాలని సూచించారు. అందిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 18వ తేదీలోగా అనుమతులు జారీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. విక్రయశాలలు ఏర్పాటు చేసే సమయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. టపాసు స్టాళ్ల వద్ద అగ్ని మాపక పరికరాలు సిద్ధంగా ఉంచడం, భద్రతా దూరం పాటించడం, అనధికార ప్రదేశాల్లో విక్రయాలు చేయకూడదని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డోన్ ఆర్డీవో నరసింహులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 21వ బ్లాక్ ప్రధాన కాలువను పరిశీలించిన టిజిపి ఛైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 04:** మండల పరిధిలోని 21వ బ్లాక్ ప్రధాన కాలువ వద్ద సీసీ లైనింగ్ దెబ్బతిని కాలువ కట్టకు ప్రమాదం పొంచి ఉండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు తెలుగు గంగ ప్రాజెక్టు ఛైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి మరియు తెలుగు గంగ అధికారులు శనివారం పరిశీలించారు. ప్రస్తుతం తెలుగు గంగ ప్రధాన కాలువకు నీరు అధికంగా ప్రవహిస్తుండడం ప్రధాన కాలువకు ఉన్నటువంటి లైనింగ్ దెబ్బతినడం మరియు కాలువ కట్ట అధిక నీటి కోతకు గురి అయితే రైతులు ఏ మేరకు నష్టపోతారు అన్న వివరాలను స్థానిక రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ దెబ్బతిన్న కాలువ కట్ట నీటి ప్రవాహానికి కోతకు గురై గండి పడితే రైతులు సాగుచేసిన పంట పొలాలు దెబ్బతింటాయని ఛైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి డిజిపి అధికారులను వెంటబెట్టుకొని లైనింగ్ దెబ్బతిన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఏ మేరకు వర్క్ ఎస్టిమేషన్ చేయాలో పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఛైర్మన్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీజీపీ ఛైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు టీ జి పి అధికారులు రైతులు స్థానిక నీటి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రమజీవులకు ఎన్డీయే ప్రభుత్వం చేయూత.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి. -నెరవేరిన మరో హామీ.. ఆటో డ్రైవర్ల సేవలో.

## ఆటో డ్రైవర్లకు అండగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఏడాదికి రూ.15వేల ఆర్థిక సహాయం.





**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 04:**
ఆత్మకూరు పట్టంలోని నంద్యాల టర్నింగ్ నుంచి స్వయంగా ఆటో నడిపి ర్యాలీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ర్యాలీ నిర్వహించారు.
అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.
వైసీపీ హయాంలో రూ 10వేలు ఇచ్చి.. ఫైన్ ల పేరుతో రూ.30వేలు నొక్కారు.
గుంతల రోడ్లు, పోలీసుల కేసులు, భారీగా డీజిల్ ధరలతో డైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రీన్ టాక్స్ లు, రోడ్డు టాక్స్ ల భయం లేదు.
రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400 కోట్లతో రోడ్లను బాగుచేశాం.
నాడు జగన్ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేల చొప్పున రూ.260 కోట్లు ఇస్తే.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేల చొప్పున రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.435 కోట్ల గౌరవ భృతిని అందజేస్తుంది.
15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేయడంతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు.
నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇళ్ళు, ప్రతి కుటుంబం లబ్ది పొందింది.
స్త్రీ శక్తి పథకంతో రెండు నెలల్లోనే 7 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలు చేసి లబ్ది పొందారు. రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుంది.
ఆటో డ్రైవర్లక సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం.

## -టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:**
ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి అన్నారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు అండగా నిలిచే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో సూపర్ హిట్ అయ్యాయని, పింఛన్ మొత్తాన్ని కేవలం ఐదు నిమిషాల్లోనే వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.436 కోట్ల లబ్ధి చేకూరుతుంది అన్నారు నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని, కానీ మన ప్రజా కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తూ 50 శాతం అధిక సాయం అందిస్తోందని తెలిపారు రోడ్ల మరమ్మతులకు రూ.1000 కోట్లు కేటాయించి, గ్రీన్ ట్యాక్స్ ను రూ.20 వేల నుండి రూ.3 వేలకే తగ్గించి వాహనదారులకు భారీ ఉపశమనం కలిగిందని తెలిపారు.

# అప్రమత్తతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష.!

## - సిఐ, దస్తగిరి బాబు,ఎస్ఐ చిన్న పీరయ్య యాదవ్.

## పంట పొలాలకు పిచికారి చేసే సమయంలో కనీస జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 04:**
పంట పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని నిర్లక్ష్యాన్ని వీడి అప్రమత్తంగా ఉంటే ఆరోగ్యానికి కుటుంబానికి శ్రీరామరక్షగా ఉంటుందని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ లు పేర్కొన్నారు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ అధ్యక్షతన రైతులకు వ్యవసాయ కూలీలకు పెస్టిసైడ్ దుకాణం యజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని రుద్రవరం సిరివెళ్ల మండలాల పరిధిలో నిర్లక్ష్యంగా పంట పొలాలకు పిచ్చికారి చేసి ఇటీవల ఇద్దరు మృతి చెందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పంట పొలాలకు రసాయనిక మందులను పిచికారి చేసే సమయంలో సరైన అవగాహన లేకపోతే అనర్థాలూ తప్పవని సూచించారు. పంట పొలాలకు సోకిన చీడపీడల నివారణ కోసం రైతులు పురుగుమందులనునిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందనిఅవగాహన లేమితో అనారోగ్యం పాలవుతున్న రైతులు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్ర నష్టం కలుగుతున్నదని అన్నారు. రసాయనిక మందుల వినియోగం పెరిగిపోవడం, మందుల్లో మోతాదు పెరగడం, అందుకు తగ్గట్టుగా రైతులు రక్షణ చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల అనేక అనర్థాలు ఎదురవుతున్నాయన్నారు. పైరుకు సోకిన చీడపీడల నివారణకు ఏ మందులు వాడాలో అనుభవం కలిగిన వ్యవసాయ, ఉద్యాన వన అధికారుల సూచన మేరకు తగిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు. డీలర్ల నుంచి కొనుగోలు చేసిన రసాయనిక మందులను ఇంట్లో చిన్న పిల్లలకు దూరంగా ఉంచాలనిపిచికారీ సమయంలో రక్షణ దుస్తులు ధరించడం తప్పనిసరీ అని కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉండే విధంగా చొక్కాలు, ప్యాంట్లు ధరించాలి. ముఖానికి మాస్క్ లేదా రక్షణ వస్త్రం కట్టుకోవాలి. కళ్లకు అద్దాలు పెట్టుకుంటే మంచిదనిపురుగుమందు కలిపేటప్పుడు చేతులకు తప్పనిసరిగా గ్లౌజులు ధరించాలి. కర్ర సహాయంతో కలపడం ఉత్తమం. అని ఎ ఎస్సై చిన్న పిరయ్య తెలిపారు. మందు సీసాలను ఎట్టి పరిస్థితుల్లో నోటితో తీయరాదని. పిచికారీ సమయంలో స్ప్రేయర్ నాజిల్‌కు ఏదైనా అడ్డు తగిలినట్లయితే నోటితో తీయడం ప్రమాదకరం ప్రాణాంతకరమని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన రిజిస్టర్ అయిన డీలర్ దగ్గర నుండే క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాలన్నారు. గ్లవ్స్, మాస్క్, బూట్లు, ఫుల్ స్లీవ్ బట్టలు వేసుకావాలనిగాలి దిశకు విరుద్ధంగా నిలబడి పిచికారి చేయాలనితినడం, తాగడం, పొగ త్రాగడం, పాన్/గుట్కా వాడడం వల్ల శరీరంలో స్లో పాయిజన్ కు గురయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఉదయం లేదా సాయంత్రం సమయాలలో పిచ్చికారి చేస్తే ఉత్తమమని పేర్కొన్నారుచేతులు, ముఖం, కాళ్లు సబ్బుతో బాగా కడుక్కోవాలని సూచించారు. వాగులు, బావులు, చెరువులలో మందు పారేయరాదన్నారు. ప్రతి రోజు పిచికారీ చేసే రైతుల్లో చాలా మంది వాంతులు, తలనొప్పి, శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చేరుతున్నారు. కాబట్టి తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. తలనొప్పి, వాంతులు, మైకం, కళ్ళు మండటం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలనిడాక్టర్‌కి వాడిన మందు ప్యాకెట్/బాటిల్ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు సిబ్బంది రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# భువనవాసి వాగుపై వంతెన నిర్మించాలి.

## ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:**
నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలో ఉన్న భువనవాసి వాగుపై వంతెన నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి భాషపోగుల దరగయ్య, జిల్లా నాయకులు కాటేపోగు నాగయ్య, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య లు డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు ఇన్చార్జి ఎమ్మార్వో ఆంజనేయులు కు మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు సమీపంలో ఉన్న భువనవాసి వాగు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించడంతో కురుకుంద, వడ్ల రామాపురం, కొట్టాల చెరువు, కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వాగు ప్రవహించడంతో రోగులు గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అని పేర్కొన్నారు. భువన వాసి వాగు పొంగిపొర్లాటంతో గత కొన్ని సంవత్సరాల్లో ముగ్గురు నలుగురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపల్లి మండల పరిధిలోని కొలను భారతి సంగమేశ్వరం ఆలయాలను సందర్శించడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భువన వాసి వాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఇంచార్జ్ ఎమ్మార్వో ఆంజనేయులకు మెమొరండం అందజేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కరించాలని కోరారు.

# ఆటో డ్రైవర్ల కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:**
జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోంది కూటమి ప్రభుత్వం. అక్టోబర్ 4వ తేదీ శనివారం నాడు ఉదయం 11 గంటలకు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ. రాష్ట్ర వ్యాప్తంగా 2,90,234 మంది ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుంది. ఒక్కోక్కరి ఖాతాలో ఏడాదికి రూ:15,000/-
ఏడాదికి రూ.435.35 కోట్లు వేయం తో పథకం అమలు. ఆటో డ్రైవర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ని నెలబేటుకుంటు, ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఊరట కలిగిస్తు వారికి ఆర్థిక ప్రోత్సాహానికి అందిస్తోంది అన్నారు. ఈ పథకం అమలు కావటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల పై లబ్ధిదారులు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నాయకులు లో పండుగ వాతావరణం నెలకొంది అని తెలిపారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గా నియమితులు అయిన నంద్యాలకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మేడ మురళీధర్, డాక్టర్ సింధు శ్రీ (టీడీపీ) మరియు జనసేన రాష్ట్ర మహిళా సాధికార ఛైర్మన్, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జ్ జవ్వాజి రేఖ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు నాగి వెంకటేశ్వర్లు, మరాచు గురు బాబు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, కృష్ణ గౌడ్, అడ్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.




**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 04:**
అక్టోబర్ 04 క్వాంటం భౌతిక శాస్త్రానికి ఆద్యుడు శాస్త్రవేత్త మాక్స్ ప్లాంక్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో క్వాంటం భౌతిక శాస్త్రానికి ఆద్యుడు శాస్త్రవేత్త మాక్స్ ప్లాంక్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత.





**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 04:**
వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని చలమా సెక్షన్ ఆఫీసర్ జి. విజయవర్ధన్ అన్నారు. శనివారం మహానంది మండలం మజారా గ్రామపంచాయతీ గాజులపల్లి గ్రామ పరిధిలోని బసాపురంలో వన్యప్రాణి వారోత్సవంలో భాగంగా వన్యప్రాణుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచార పోస్టర్లు అతికించారు. ఆయన మాట్లాడుతూ..అటవీ జంతువులను హాని కలిగించరాదని, జంతువులను చంపితే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.విద్యుత్ వైర్లు, ఉచ్చులు, బిగించి వన్యప్రాణులను చంపితే కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణులను వేటాడిన ఎడల వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కఠినమైన శిక్ష విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లె బీట్ ఆఫీసర్ కె. మద్దిలేటి స్వామి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 04:**
ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేసి కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం గాజులపల్లె సచివాలయం -1వద్ద ఆటో డ్రైవర్ల సేవలో పథకం పై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఆర్టీసీ ఉచిత బస్సుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకం చేపట్టారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, సర్పంచ్ చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, పాశం శ్రీనివాసులు,రాముడు, జనార్దన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,అధికారులు, సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## అభిమానికి మంత్రి లోకేశ్ షాక్
## పెళ్లి పత్రిక రావడంతో సడన్‌గా హాజరు



విజయవాడ,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
తమ పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మంత్రి లోకేష్ మన్నించారు .. గతంలో చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా 2023 ఆగస్టు 20వ తేదీన యువనేత నారా లోకేష్ విజయవాడలో పాదయాత్ర నిర్వహించారు? విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.. యువగళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య.. తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేష్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. యువనేత లోకేష్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.

## విశాఖ అన్నదానంలో అపశ్రుతి... సీఎం చంద్రబాబు ఆవేదన

విశాఖపట్నం **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
విశాఖపట్నం నగరంలో జరిగిన ఓ అన్నదాన కార్యక్రమంలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. వేడి గంజి మీద పడటంతో 16 మంది చిన్నారులతో పాటు పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన శనివారం మధ్యాహ్నం జాలరిపేటలోని పిల్లా అప్పమ్మయ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద జరిగింది.
దుర్గాదేవి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో చిన్నారులు, మహిళలు హాజరయ్యారు. ఆహారం పంపిణీ చేస్తుండగా, వంట ప్రదేశంలో ఉన్న మరుగుతున్న గంజి పాత్ర ప్రమాదవశాత్తు వారిపై పడింది. దీంతో అక్కడ ఉన్న చిన్నారులు, మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర గందరగోళం, ఆర్తనాదాలు మిన్నంటాయి.వెంటనే స్పందించిన స్థానికులు, నిర్వాహకులు క్షతగాత్రులను విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి (కేజీహెచ్) తరలించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉండటంతో వారిని ఆసుపత్రిలో చేర్చుకుని ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. మిగిలిన 10 మందికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యులు వారిని డిశ్చార్జ్ చేశారు.

**స్పందించిన సీఎం చంద్రబాబు**
ఈ ఘటనలో చిన్నారులు గాయపడడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంటనే విశాఖ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎలాంటి లోటూ రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

### వైకాపా తీరులో వెనకబడ్డ రాష్ట్రం -బనగానిపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో పాల్గొన్న మంత్రి బీసీ






నంద్యాల,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమేనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

### ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే -ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్





విజయవాడ,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దాని వల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా ... నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు మంత్రి. సుమారు 3 లక్షల మందికి ఇస్తున్నామని.. మెరుగైన సర్వీసు అందజేయాలని.. అప్పుడే మంచి మార్కెట్ వస్తుందని సూచించారు.

# జగన్ దెబ్బకు దిగొచ్చిన చంద్రబాబు

### ఆటో డ్రైవర్లకు పథకంపై పేర్ని నాని ఎద్దేవా



అమరావతి,**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌పై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్ అయ్యారు.. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలిసి మూడు ఖాకీ చొక్కాలేశారన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పేరుతో డ్రైవర్లకు డబ్బులేశామని చెబుతున్నారన్నారు. ఎన్నికల్లో రాష్ట్రమంతా మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారని చెప్పారు. ఎవరైనా అడిగితే నా పేరు చెప్పొదని చంద్రబాబు తెలిపారు. ఎవరైనా ప్రశిస్తే తోలు తీస్తామన్నారని గుర్తు చేశారు. ఏడాదైనా ఫ్రీ బస్సు ఇవ్వకపోవడంతో విమర్శల పాలయ్యారన్నారు. జగన్ మోహన్ రెడ్డి , ప్రజలు, ప్రతిపక్షాల దెబ్బకు చంద్రబాబు ప్రభుత్వం దిగొచ్చిందని చెప్పారు. ఫ్రీ బస్సులో జిల్లాల సరిహద్దులు దాటడానికి వీల్లేదని సాక్షాత్తూ మంత్రులే చెప్పారన్నారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో పల్లె వెలుగులో రాష్ట్రమంతా తిరగొచ్చని ప్రకటించారని ప్రకటించారు. బస్సులను తగ్గించేశారని చెప్పారు. చంద్రబాబు దెబ్బకు ఆటోవాళ్లంతా రోడ్డెక్కారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. 'ఎన్నికల్లో ఊకదంపుడు ప్రసంగం చేసిన చంద్రబాబు, పవన్ ను నిలదీశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు వేశామని చంద్రబాబు చెబుతున్నారు. భూ ప్రపంచం మీద తనే ఆటో డ్రైవర్లను ఆదుకున్నానని బిల్డప్ ఇచ్చారు. చంద్రబాబు స్పీచ్ దెబ్బకు ఆటో డ్రైవర్లకు చెవుల వెంట రక్తం ఒక్కటే తక్కువ. ఆటో వాళ్ల కోసం యాప్ పెడతా.. కంట్రోల్ రూమ్ పెడతానంటున్నారు. ఆటో, క్యాబ్, మ్యాక్సిక్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని చంద్రబాబు చెబుతున్నారు. చంద్రబాబు తీరు సినిమాలో బ్రహ్మానందం క్యామెడీ సీన్ లా ఉంది. వాహన మిత్ర పథకం ప్రారంభించింది జగన్ మోహన్ రెడ్డి. పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకున్నారు. మచిలీపట్నంలో ఆటో డ్రైవర్ల సమస్యలు స్వయంగా విన్నారు. తమకు ఏడాదికి పది వేలైనా ఇవ్వమని ఆటో డ్రైవర్లు అడిగారు. సొంతంగా ఆటో కొనుక్కుని నడుపుకుంటున్న వారికి 10 వేలు ఇస్తామని ఏలూరు వేదికగా ప్రకటించారు. జగన్ సీఎం అయిన వెంటనే.. 2 లక్షల 36 వేల మందికి వాహనమిత్ర ఇచ్చారు. ఎన్నికల సంవత్సరం కూడా జగన్ మోహన్ రెడ్డి 2 లక్షల 75 వేల మందికి వాహన మిత్ర ఇచ్చారు. ఇప్పుడు జగన్ కంటే చంద్రబాబు కేవలం 14 వేల మందికి మాత్రమే అదనంగా ఇచ్చారు.' అని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

**అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**
దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను



కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# దగ్గు సిరప్‌ల దారుణం

## కేసన్స్ ఔషధాలపై నిషేధం దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్,అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని




కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య–ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి?

## ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**



జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# భాగ్‌సవారితో ముగిసినన బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ





తిరుమల, **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# పిడుగులతో వర్షం

## ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం -హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ

## పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద - తిరుమలలో భారీ వర్షం..తడిసి ముద్దయిన భక్తులు

అమరావతి **అక్టోబర్ 4 ఆంధ్ర ప్రగతి :**ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉధృతి వల్ల పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం–తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో



బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బస్టాండ్ ఆవరణలో మోకాళ్ల లోతు వరకు వాన నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల్లోకి సైతం వాన నీరు చేరింది. దీంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేకపోతున్నారు. శనివారం ఉదయం పీలేరు పట్టణంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

-----------------



# రోహిత్ శర్మ స్థానంలో
# కెప్టెన్ గా శుభ్ మన్ గిల్

## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు టీమిండియా ఎంపిక...



ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్, టీ20 సిరీస్ ల కోసం కోసం నేడు టీమిండియా జట్లను ప్రకటించారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని వన్డే జట్టును ప్రకటించినట్టు అర్థమవుతోంది. రోహిత్ శర్మ స్థానంలో భారత వన్డే కెప్టెన్ గా శుభ్ మన్ గిల్ ను నియమించారు. గిల్ ఇప్పటికే టెస్టు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పటికే టెస్టులు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు వన్డే జట్టులో స్థానం కల్పించారు. వైస్ కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ ను నియమించారు. ఆంధ్రా క్రికెట్ స్టార్ నితీశ్ కుమార్ రెడ్డి తొలిసారిగా భారత వన్డే జట్టుకు ఎంపికయ్యాడు. అతడిని ఆల్ రౌండర్ కోటాలో తీసుకున్నట్టు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాకు ఈ జట్టులో చోటు దక్కలేదు. ఈ మేరకు నేడు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలో సమావేశమైన టీమిండియా సీనియర్ సెలెక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేసింది.

ఆసీస్ తో 3 వన్డేల సిరీస్ ఈ నెల 19 నుంచి జరగనుంది. ఆసీస్ తో వన్డేలకు ఎంపిక చేసిన జట్టులో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు స్థానం లభించలేదు. అతడిని టీ20 సిరీస్ కు మాత్రం ఎంపిక చేశారు. ఇక, ఇటీవల కాలంలో పరుగుల వరద పారిస్తున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మను వన్డే టీమ్ కు ఎంపిక చేస్తారని భావించినా, సెలెక్టర్లు ఆ దిశగా మొగ్గు చూపలేదు. ఆసీస్ పై కేవలం టీ20 సిరీస్ కు మాత్రమే అతడిని ఎంపిక చేశారు. ఆసీస్ తో టీ20 సిరీస్ అక్టోబరు 29 నుంచి జరగనుంది. ప్రస్తుతం విండీస్ తో టెస్టు సిరీస్ ముగిశాక టీమిండియా వన్డే, టీ20 సిరీస్ ల కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది.

### భారత వన్డే జట్టు...

శుభ్ మన్ గిల్ (కెప్టెన్), శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ.

### భారత టీ20 జట్టు...

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్ మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్,

# రెండున్నర రోజుల్లోనే టెస్ట్ ఖతం

## విండీస్‌పై టీమిండియా ఘన విజయం..

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌ను రెండున్నర రోజుల్లోనే ముగించి, ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన శుభ్‌మన్ గిల్ సేన.. కరేబియన్ జట్టును ఏ దశలోనూ కోలుకోనీయలేదు.

భారత్ ఆల్ రౌండ్ షో..

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బౌలింగ్ చేసిన భారత్, అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా, పరుగుల వరద పారించింది. కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా అద్భుత సెంచరీలతో కదం తొక్కగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో భారత్ 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లోనే 286 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది.

రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ బ్యాటర్ల కథ మళ్లీ మొదటికే వచ్చింది. భారత బౌలర్ల పదునైన బంతులకు సమాధానం చెప్పలేక చేతులెత్తేశారు.



వరుసగా వికెట్లు కోల్పోయి కేవలం 146 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీంతో భారత్ ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. విండీస్ ను రెండో ఇన్నింగ్స్ లో చుట్టేయడంలో స్పిన్నర్ రవీంద్ర జడేజా, పేసర్ మహమ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించారు. సిరాజ్ 31 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, జడేజా 54 పరుగులకు 4 వికెట్లు తీసి విండీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 7 వికెట్లు పడగొట్టిన సిరాజ్, తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.

# ఢిల్లీలో ఆర్చరీ లీగ్-2025
# ప్రారంభించిన రామ్ చరణ్



%ఢిల్లీ, అక్టోబర్ 3: హీరో రామ్ చరణ్ ఢిల్లీలో ఆర్చరీ ప్రీమియర్ లీగ్-2025ని ప్రారంభించారు. ఆర్చరీ క్రీడను ఒక 'ఐకానిక్ స్పోర్ట్'గా చెప్పిన చరణ్.. ఈ లీగ్ భారతదేశంలో మొట్టమొదటి ఆర్చరీ ఫ్రాంచైజీ టోర్నమెంట్‌గా నిలుస్తుందన్నారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%ూూ×%) ఏర్పాటు చేసిన ఈ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (%ూూ%)2025ని ప్రారంభించడం సంతోషకరమని చరణ్ అన్నారు.

ఢిల్లీలోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ ప్రారంభ వేడుకలో 48 మంది ఆర్చర్లు (36 మంది భారతీయులు, 12 మంది విదేశీయులు) ఆరు ఫ్రాంచైజీల్లో పోటీ పడుతున్నారు. ఇది రికర్వ్ అండ్ కాంపౌండ్ ఆర్చర్లు ఫ్లడ్‌లైట్స్ కింద పోటీపడే ప్రత్యేక ఫార్మాట్‌ను భారత్ కు పరిచయం చేస్తుంది.

ఈ లీగ్ కు బ్రాండ్ అంబాసిడర్ కూడా అయిన రామ్ చరణ్, ఆర్చరీని 'ఐకానిక్ స్పోర్ట్' అన్నారు. 'ఇది మన చరిత్ర, సంస్కృతిలో భాగం. రామాయణం, మహాభారతంలో ఆర్చరీ ఉంది. నేను %===% సినిమాలో ఆర్చర్ పాత్ర చేశాను. ఈ క్రీడతో మన సంబంధం ముడిపడిఉంది' అని చెప్పారు. భారతీయ క్రీడా ప్రియులు ఈ ఐకానిక్ స్పోర్ట్‌ను ప్రోత్సహించాలని, లీగ్‌ను ఐకానిక్‌గా మార్చాలని రామ్ చరణ్ పిలుపునిచ్చారు.



# ఏక్తాకు రజతం

## ప్రవీణ్‌కు కాంస్యం  ప్రపంచ పారా అథ్లెటిక్స్


న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సలో శనివారం.. భారత అథ్లెట్లు ఏక్తా భయాన్ రజతం, ప్రవీణ్ కుమార్, సోమన్ రాణా కాంస్య పతకాలు సాధించారు. మహిళల ఎఫ్51 క్లబ్ త్రోలో 19.80 మీ. దూరంతో ఏక్తా రజత పతకం దక్కించుకుంది. పురుషుల హైజంప్ టీ64లో ప్రవీణ్ రెండు మీటర్ల దూరంతో కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. పురుషుల షాట్‌పుట్ ఎఫ్57 విభాగంలో సోమన్ 14.69 మీ.తో కాంస్యం గెలుపొందాడు. ఇప్పటికి భారత్ 6 స్వర్ణాలు, 7 రజతాలు, 5 కాంస్యాలు సహా మొత్తం 18 పతకాలతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆదివారం పోటీలకు చివరిరోజు.




# త్రిశతక మోత


కేఎల్ రాహుల్ (100)


జడేజా (104 ),


జురెల్ (125),

అహ్మదాబాద్: వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ రెండో రోజే భారత్ పూర్తిగా పట్టు బిగించింది. ప్రత్యర్థిని మొదటి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకే కూల్చిన ఆతిథ్య జట్టు..ముగ్గురు బ్యాటర్లు జురెల్ (125), జడేజా (104 బ్యాటింగ్), కేఎల్ రాహుల్ (100) శతక మోత మోగించడంతో భారీ స్కోరు చేసింది. శుక్రవారం ఆట ఆఖరికి తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లకు 448 పరుగులు సాధించింది. 286 పరుగుల ఆధిక్యం కూడగట్టుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 121/2తో భారత్ రెండోరోజు మొదటి ఇన్నింగ్స్ కొనసాగించగా, కిందటిరోజు బ్యాటర్లు గిల్, రాహుల్ విండీస్ బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. అర్ధ శతకం సాధించిన వెంటనే కెప్టెన్ గిల్ (50) స్పిన్నర్ చేజ్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ కొట్టబోయి నిష్క్రమించాడు. గిల్, రాహుల్ రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించారు. మరోవైపు 57 పరుగుల వద్ద లైఫ్ దక్కించుకున్న రాహుల్ ఆపై జాగ్రత్తగా ఆడుతూ సెంచరీ పూర్తి చేశాడు. ఒక చేతితో బ్యాటు పైకెత్తి, మరో చేతి రెండు వేళ్లను నోటిలో ఉంచుకోవడం ద్వారా ఇటీవల పుట్టిన కుమార్తెకు ఈ సెంచరీని రాహుల్ అంకితమిచ్చాడు. కానీ వెంటనే స్పిన్నర్ వారికన్ బౌలింగ్‌లో రాహుల్ పెవిలియన్ చేరాడు.

%జడేజా, జురెల్ ద్విశతక భాగస్వామ్యం: రక్షణాత్మక ధోరణిలో బ్యాటింగ్ చేసిన జురెల్ తొలుత మూడంకెల మార్క్ చేరుకున్నాడు. అయితే జురెల్‌ను అవుట్ చేయడం ద్వారా 206 పరుగుల ఐదో వికెట్ భాగస్వామ్యానికి లెఫ్టామ్ స్పిన్నర్ పియరీ ముగింపు పలికాడు. మరోవైపు వికెట్ స్పిన్నర్లకు అనుకూలిస్తున్నా జడేజా పరుగులు రాబట్టాడు. స్పిన్నర్ల బౌలింగ్‌లో క్రీజు బయటకు వచ్చి భారీ షాట్లతో అలరించాడు. ఈక్రమంలో అతడు శతకం పూర్తి చేశాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చూపులతోనే హృదయాలు దోచుకుంటున్న అనుపమ!



అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్యకాలంలో ఏం చేసినా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తోంది. టిల్లు స్క్వేర్ మూవీతో తన రూట్ మార్చిన ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్స్, వరుస సినిమాలతో ఊపు మీద ఉంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్స్టా ఫోటోలతో మరోసారి స్పెషల్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. తాజాగా ఎల్లో కలర్ క్రాప్ టాప్ లో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో గోల్డెన్ కలర్ టాప్ ఎల్లో కలర్ బాటమ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. స్లీవ్ లెస్ గోల్డెన్ కలర్ టాప్ లో తళుక్కుమని మెరిసిపోతుంది.. అంతేకాదు చెవులకు పెద్ద చెవి దుద్దులను పెట్టి తన లుక్ లో చెవి దుద్దులనే హైలెట్ చేసింది. రింగుల జుట్టుతో మత్తెక్కించే కళ్ళతో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ హాట్ ఫోటోలను చూస్తే ఎవరైనా సరే అనుపమ అందానికి ఫిదా అవ్వాల్సిందే. అలా ఫోటోలతో కుర్రకారు గుండెల్లో మంట పెట్టిన అనుపమ పరమేశ్వరన్ ఇలాంటి ఫోటోల వల్లే సోషల్ మీడియాలో మరింత ఫేమస్ అవుతుంది. ముఖ్యంగా ఈ హీరోయిన్ ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో సాంప్రదాయమైన లుక్ తో అందరినీ కట్టిపడేసింది. కానీ రాను రాను అందరిలాగే ఈ హీరోయిన్ కూడా తయారైంది అనేలా కొన్ని విమర్శలు ఎదుర్కొంది. ఎందుకంటే సినిమాల్లోకి వచ్చినా కొత్తలో అనుపమ పరమేశ్వరన్ ఒక్క సినిమాలో కూడా బోల్డ్ పాత్రలో నటించలేదు. పొట్టి బట్టలు వేసుకోలేదు. కానీ రౌడీ బాయ్స్ సినిమాతో రూట్ మార్చేసింది. ఈ సినిమాలో కాస్త బోల్డ్ గా నటించడంతోపాటు రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ హీరోయిన్ ని ఇలాంటి పాత్రలో కూడా తీసుకోవచ్చని దర్శక నిర్మాతలకు ఓ క్లారిటీ వచ్చింది. డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం పూర్తి బోల్డ్ గా కనిపించింది. పొట్టి పొట్టి బట్టలు వేయడంతో పాటు లిప్ లాక్ లతో రెచ్చిపోయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే అప్పటివరకు ఈ హీరోయిన్ ని అభిమానించిన అభిమానులు కూడా ఇదేంటి ఈ హీరోయిన్ ఇలా మారిపోయింది అని నోరెళ్లబెట్టి టిల్లు స్క్వేర్ సినిమాలో ఆమె పర్ఫామెన్స్ ను చూసి షాక్ అయిపోయారు. అయితే అలాంటి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ సినిమా తర్వాత బోల్డ్ పాత్రలకు కూడా ఓకే చెప్పి మరిన్ని అవకాశాలు అందుకుంటుంది.అలా ఈ హీరోయిన్ టిల్లు స్క్వేర్ మూవీ తర్వాత పరదా అనే లేడీ ఓరియంటెడ్ మూవీ తో వచ్చింది. పరదా అనే డిఫరెంట్ కాన్సెప్ట్ ఉన్న మూవీని ఎంచుకొని సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి ఈ సినిమాలో చూపించగా.. అందులో అద్భుతంగా నటించింది. కానీ ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. ఆ తర్వాత వెంటనే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కిష్కింధపురి అనే మూవీ తో వచ్చి దెయ్యం పాత్రలో అందర్నీ భయపెట్టేసింది. అలా వరుస సినిమాలు చేస్తూ సౌత్ ఇండస్ట్రీలో బిజీ బిజీగా ఉంటున్న ఈ హీరోయిన్ చేతిలో ప్రస్తుతం ఎల్ క్లాసికో,ది పెట్ డిటెక్టివ్ అనే మలయాళ సినిమాలతో పాటు తెలుగులో భోగి, తమిళంలో బైసన్ అనే సినిమాలు ఉన్నాయి.




# క్లైమాక్స్ ను మించిన ప్రీ క్లైమాక్స్

సాధారణంగా ఏ సినిమాలో నైనా ప్రీ క్లైమాక్స్ దగ్గర నుంచి కథ మరింత వేగాన్ని పుంజుకుంటుంది .. అనూహ్యమైన మలుపులు తీసుకుంటుంది. ఇక్కడి నుంచి కథ మరింత పట్టుగా .. పకడ్బందీగా నడుస్తూ ఉంటుంది. అందువలన ప్రేక్షకులు మరింత శ్రద్ధపెట్టి అలా కథను ఫాలో అవుతూ ఉంటారు. క్లైమాక్స్ లో కథ అనేక విశేషాలు .. విన్యాసాలు చేస్తూ చివరికి ప్రేక్షకులకు సంతృప్తిని కలిగిస్తూ ముగుస్తుంది. కథ ఎంత గొప్పగా మొదలైన దాని సక్సెస్ ముగింపు పైనే ఆధారపడి ఉంటుంది.అయితే కథ ఏదైనా ప్రీ క్లైమాక్స్ కి మించి క్లైమాక్స్ ఉండవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో క్లైమాక్స్ కంటే ప్రీ క్లైమాక్స్ హెవీగా అనిపిస్తుంది. క్లైమాక్స్ కంటే కూడా ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ఇంపాక్ట్ ను చూపిస్తుంది. అలాంటి అరుదైన ఒక సన్నివేశం మనకి 'కాంతార: చాప్టర్ 1'లో కనిపిస్తుంది. ఈ సినిమా ప్రీ క్లైమాక్స్ లో రాజుకీ .. హీరోకి మధ్య అడవిలో చోటుచేసుకునే సన్నివేశం సినిమా మొత్తానికి హైలైట్ గా నిలుస్తుంది. దేవుడు ఆవేశించినట్టుగా హీరో చేసే హడావిడి ఆడియన్స్ తో ఔరా అనిపిస్తుంది.
ఈ సీన్ చూస్తున్నంత సేపు ఇదే క్లైమాక్స్ సీనేమో అనిపిస్తుంది. ఇహ జరిగిన తరువాత ఓంకార్ ఏం ఉంటుందనే ఆలోచన కలుగుతుంది. అయితే క్లైమాక్స్ నుకూడా బాగానే డిజైన్ చేశారు .. గ్రాఫిక్స్ తో హడావిడి చేశారుగానీ, ఆడియన్స్ పై ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. క్లైమాక్స్ కంటే ఎక్కువ మార్కులను కొట్టేస్తుంది. ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలలో క్లైమాక్స్ కంటే, ఎక్కువ ఇంపాక్ట్ చూపించిన ప్రీ క్లైమాక్స్ కలిగినదిగా 'కాంతార: చాప్టర్ 1' కనిపిస్తుందని చెప్పచ్చు.

# వరుస ఫ్లాప్స్ .. శ్రీదేవి కూతురిని టాలీవుడే కాపాడాలి?

గత కొన్ని రోజులుగా జాన్వీకపూర్ వరుస డిజాస్టర్లు మూటగట్టుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్లో ఇటీవల 'పరమ్ సుందరి' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో భారీ డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఆ తర్వాత 'హోమ్ బౌండ్' అంటూ మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సరైన ప్రమోషన్స్ లేకపోవడం వల్లే ఈ చిత్రం విడుదల అయిన విషయం కూడా చాలామందికి తెలియదు అని చెప్పాలి. అలా ఈ సినిమా మొదటి రోజు కేవలం 30 లక్షలు మాత్రమే వసూలు చేసి డిజాస్టర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా ఆస్కార్ ప్రదర్శనకు ఎంపికైన విషయం తెలిసిందే. % ఇదిలా ఉండగా మరొకవైపు కరణ్ జోహార్ నిర్మాణంలో వచ్చిన 'సన్నీ సంస్కారికీ తులసీ కుమారి' సినిమాలో కూడా నటించింది. వరుణ్ ధావన్ హీరోగా నటించారు.. భారీ అంచనాల మధ్య పెద్ద ఎత్తున ప్రమోషన్స్ తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అక్టోబర్ 2న విడుదలైన ఈ సినిమా కథ రొటీన్ కథ కావడంతో ప్రేక్షకులు దీనిని ఆదరించలేకపోతున్నారు. ఇలా వరుసగా బాలీవుడ్ లో మూడు చిత్రాలు చేస్తే మూడు చిత్రాలు కూడా డిజాస్టర్ కావడం ఆశ్చర్యంగా మారింది. అయితే ప్రస్తుతం అమ్మడి చూపు టాలీవుడ్ పైనే పడింది అని చెప్పడంలో సందేహం లేదు. విషయంలోకి వెళ్తే.. గత ఏడాది కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా వచ్చిన చిత్రం దేవర. ఈ సినిమా ద్వారానే తెలుగు ప్రేక్షకులను పలకరించింది జాన్వీ కపూర్. పైగా ఇది ఈమెకు తొలి తెలుగు సినిమానే అయినా ఈ సినిమా మంచి సక్సెస్ అందించింది. ఇప్పుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాలో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. దీనికి తోడు నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో కూడా జాన్వీ కపూర్ నటిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ ఆశలన్నీ కూడా టాలీవుడ్ పైనే ఉన్నాయని చెప్పాలి.ఎందుకంటే కొంతకాలంగా బాలీవుడ్ పైనే ఆశలు పెంచుకున్న ఈ ముద్దుగుమ్మకు అక్కడ కనీసం ఒక్క సినిమా కూడా మంచి విజయాన్ని అందించలేకపోయింది. దీంతో ఇప్పుడు ఈమె కెరియర్ ముందుకు సాగాలి అంటే ఈమెను టాలీవుడ్ సినీ పరిశ్రమ మాత్రమే కాపాడాలి అంటూ జాన్వీ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.



# 'ది రాజా సాబ్' డబ్బింగ్ ప్రారంభం.. సంక్రాంతికి రావడం పక్కా!



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, విలక్షణ దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ది రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి చిత్ర బృందం ఒక కీలక అప్‌డేట్‌ను పంచుకుంది. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో భాగంగా తాజాగా డబ్బింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సినిమా పనుల్లో వేగం పెంచారు. ఇందులో భాగంగానే డబ్బింగ్ పనులు మొదలుపెట్టారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిన విషయం తెలిసిందే.ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు బొమ్మన్ ఇరానీ, సప్తగిరి, వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీను తదితరులు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# శింబు కోసం రూటు మార్చిన వెట్రిమారన్





ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు మంచి క్రేజ్ ఉంటుంది. ఆ క్రేజ్ ఎంతలా ఉంటుందంటే వారిద్దరి కలయికలో సినిమా వస్తుందంటే ఆ సినిమా కచ్చితంగా అంచనాలకు మించి ఉంటుందని ఆడియన్స్ అనుకునేలా. ఈ నేపథ్యంలోనే వారి కలయికలో వచ్చే సినిమాలకు మంచి హైప్ ఏర్పడుతూ ఉంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ ఇప్పుడు బ్రేక్ అవుతున్నట్టు తెలుస్తోంది. వెట్రిమారన్ దర్శకత్వంలో శింబు సినిమా ఇక అసలు విషయానికొస్తే, కోలీవుడ్ ఇండస్ట్రీలో మాస్, కంటెంట్ కలిపి చూపించగల డైరెక్టర్ ఎవరంటే అందరూ చెప్పే మొదటి పేరు వెట్రిమారన్. ఆడుకలాం, వడా చెన్నై, అసురన్ లాంటి సినిమాలతో డైరెక్టర్ గా ఆయన వేసి ముద్ర అలాంటిది. రీసెంట్ గా తన ప్రొడక్షన్ కంపెనీని మూసేస్తున్నట్టు అనౌన్స్ చేసి అందరికీ షాకిచ్చిన వెట్రిమారన్ ప్రస్తుతం శింబు తో చేస్తున్న సినిమాపైనే తన ఫోకస్ ను పెట్టారు. ఎక్కువగా జీవీతో సినిమాలు చేసిన వెట్రిమారన్ శింబు స్టైల్, వెట్రిమారన్ రియలిస్టిక్ మేకింగ్ ఎలా ఉంటుందో అని ఆడియన్స్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే వెట్రిమారన్ సినిమాల సక్సెస్ లో మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ పాత్ర కూడా ఎంతో కీలకం. వెట్రిమారన్ సినిమాలకు ఎక్కువగా ఆయనే సంగీతం అందించడంతో ఇప్పుడు శింబు సినిమాకు కూడా జీవీనే మ్యూజిక్ ఇస్తారని అంతా అనుకున్నారు. శింబు49కు అనిరుధ్ మ్యూజిక్ కానీ శింబు49 కోసం వెట్రిమారన్ రూట్ మార్చినట్టు తెలుస్తోంది. ఈ సినిమా కోసం వెట్రిమారన్ సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ను లైన్ లోకి దించుతున్నట్టు సమాచారం. ఆడు కలాం నుంచి వడా చెన్నై వరకు ఎన్నో సూపర్‌హిట్ ఆల్బమ్స్ ను ఇచ్చిన జీవీ ప్రకాష్ ను కాదని మరీ వెట్రిమారన్ ను అనిరుధ్ ను తీసుకోవడానికి కారణం సినిమాకు ఫ్రెష్ ఎనర్జీ తీసుకునిరావడానికే అని తెలుస్తోంది. ం

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'మిరాయ్'..



తేజా సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిరాయ్'. ఫాంటసీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అయింది. తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలను దక్కించుకొని అమరత్వం సాధించి ప్రపంచాన్ని జయించాలనుకునే ఓ దుష్టశక్తిని, హీరో ఎలా అంతం చేస్తాడనే కథాంశంతో ఈ సినిమా రూపొందింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ప్రేక్షకులకు మరింత చేరువ కానుంది. ఈ సినిమా త్వరలోనే ఒటిటిలో సందడి చేయనుంది.ప్రముఖ ఒటిటి సంస్థ జియో హాట్‌స్టార్‌లో మిరాయ్ అక్టోబర్ 10వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఒటిటి సంస్థ సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. "తొమ్మిది గ్రంథాలు, ఒక అంతులేని శక్తి, ఈ బ్రహ్మాండాన్ని కాపాడటానికి ఒక సూపర్‌యోధ. మిరాయ్, ఇండియా యొక్క సూపర్‌హీరో మీ ఇంటికి వస్తున్నాడు" అంటూ హాట్‌స్టార్ పేర్కొంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది.